


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 21 జనవరి 2026 | 7 పేజీలు



# మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ముప్పుతిప్పలు పెట్టనున్నాయా..?






సూర్య ఎల్లారెడ్డి

మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ముప్పుతిప్పలు పెట్టనున్నాయా? అనే ఊహాగానాలు ఇప్పటికే మున్సిపల్ కేంద్రాల్లో ఆ నోట ఈ నోట వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగనున్న మున్సిపల్ ఎన్నికలు సవాల్ అని చెప్పాలి. పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఆశించినంతగా ఫలితాలు రాలేదనే గుసగుసలాడుతున్నారు, బీఆర్ఎస్ కు పంచాయతీ ఎన్నికల్లో బాగానే ఫలితాలు వచ్చాయి కాకపోతే అధికార పార్టీలో ఉండాలని నిధులు రాబట్టుకోవాలని చాలామంది సర్పంచులు వెళ్లినట్లు అంటున్నారు. పంచాయతీ ఎన్నికలంటే గుర్తులుండవు. కానీ ఆ ఎన్నికల్లో కూడా ఎవరికి వారే పార్టీలుగా విడిపోయి ప్రచారం చేసుకోవడంతో గ్రామాల్లో ప్రధాన పార్టీలన్నీ పోటీ చేశాయి. అయితే గ్రామాలు.. వేరు పట్టణాలు వేరు. పట్టణ ఓటర్లు ఒక పట్టాన అర్థం కాదు. పట్టణ ఓటర్లు ఖచ్చితంగా పార్టీ పాలనను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటారు. డెవలెప్ మెంట్ చూస్తారు. అలాగే సంక్షేమాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని మరీ ఓటేస్తారు. 2లో

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

### - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క

### - గ్రామ సర్పంచ్‌ల శిక్షణ శిబిరంలో పాల్గొన్న మంత్రి జిల్లా కలెక్టర్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పం చ్లకు ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఉద్దేశించి మాట్లాడారు.నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో (మిగతా 2లో)





## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### - దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్

### - పాల్గొన్న ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, కలెక్టర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేం దుకు అధికారులు చొరవ చూపాలని నిజామా బాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళ వారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పనుల ప్రగతిపై సమావేశంలో (మిగతా 2లో)



# టీఎన్జీవోల 80 వసంతాల బహిరంగ సభకు ఉద్యోగులందరూ తరలిరావాలి..

## - టీఎన్జీవోల సంఘం కేంద్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో టీఎన్జీవోల కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ,ప్రధాన కార్యదర్శి ముజీబ్ ల ఆధ్వర్య ంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తున్న సంఘం టీఎన్జీవో సంఘం మాత్రమేనని తెలియజేస్తూ సంఘం ఏర్పడి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని గుర్తుకు చేస్తూ సంఘం ఆది నుండి ఉద్యోగుల హక్కుల సాధనకై పోరాటం చేసే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలియజేశారు. అంతేకాకుండా ఉద్యోగులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రభుత్వంతో సామరస్య పూర్వకమైన వాతావర ణంలో ఉద్యోగులకు సంబంధించి ఉన్నటువంటి పెండింగ్ బిల్స్ మంజూరు చేయించడంలో ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రతి నెల సుమారుగా 750 కోట్లు జమ చేయిస్తూ ఇప్పటివరకు 4500 కోట్లకు పైగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. పెండింగ్ డే లకు సంబంధించి ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఉద్యోగుల యొక్క బాధలను తెలియజేస్తూ పెండింగ్లో ఉన్న డీఎల నుచెల్లించే విధంగా ఒత్తిడి చేయడం ద్వారానే డిఎన్ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు.



ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్లో మరొక ప్రధానమైన సమస్య ఆరోగ్య భద్రత కార్డులు ఉద్యోగులందరూ ఈ హెచ్ ఎస్ పథకం లేకపోవడం మూలంగా ఆర్థికంగా చితికి పోతున్న విషయాన్ని గుర్తుకు చేస్తూ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు ఈ హెచ్ ఎస్ కార్డుల మంజూరికై చేస్తున్న ప్రయత్నాన్ని వివరిస్తూ త్వరలోనే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశాలను ఏర్పాటుకు ప్రభుత్వం ఒప్పుకున్న విషయాన్ని తెలియజేస్తూ ఆ సమావేశం కు ముందే ఈ హెచ్ ఎస్ కార్డ్స్ జారీకి సంబంధించి ఒక తీపి కబురు అందుతుందని తెలియజేశారు. అంతేకాకుండా ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావలసిన పిఆర్సి కూడా సాధించే విధంగా సంఘం నుండి పూర్తిస్థాయిలో పోరాటం జరుగుతుందని త్వరలోనే ప్రభుత్వం పిఆర్సి విషయానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు. అదేవిధంగా టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన సమస్య ఏదైనా సరే సంఘం పోరాటం చేసే క్రమంలో ముందుంటుందని తెలియజేస్తూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న మరొక ప్రధానమైన సమస్య సిపిఎస్ ఈ విధానాన్ని కూడా ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైతే పోరాటం చేసి పాత పెన్షన్ విధానాన్ని సాధించడమే ప్రధాన లక్ష్యంగా సంఘం పోరాడుతుందని తెలియజేశారు. టీఎన్జీవో సంఘం దేశంలోనే అన్ని ఉద్యోగ సంఘాలకు ఆదర్శంగా ఉంటూ ఈనెల 23న షిరిడి పట్టణంలో జరిగేటటువంటి ఆల్ ఇండియా స్టేట్ గవర్నమె ంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభలకు రాష్ట్ర తరపున ప్రాతినిధ్యం వహిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘ అనుసరిస్తున్న విధానాలను తెలియజేస్తూ ఉద్యోగుల హక్కుల పోరాటమే ప్రధాన ఎజెండాగా టీఎన్జీవో సంఘం పనిచేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, కేంద్ర సంఘ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, పోచయ్య, అర్బన్ యూనిట్ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఫోరం అధ్యక్షులు సంపత్, వారి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచ్ లకు ఘనంగా సన్మానం

**సూర్య రెంజల్**



మండలంలోని 17 గ్రామ పంచాయతీల నూతన సర్పంచులను మండల అభివృద్ధి అధికారి కమలాకర్ ఘనంగా సన్మానించారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన సర్పంచుల పరిచయ వేదికను ఏర్పాటు చేసి, దండిగుట్ట సర్పంచ్ బూరుగుపల్లి ధనుంజయ్,రెంజల్ తిరుపతి లలిత బుజ్జి, నీలా క్యాతం యోగేష్,కందకుర్తిలో గియాసోద్దీన్, సాటాపూర్ లచ్చవార్ సుహాసిని నితిన్,కల్యాపూర్ రెమ్మ భానుచందర్, దుపల్లి ధనూరి నరసవ్వ, వీరన్న గుట్ట ఎత్తరి మాధవి, కిసాన్ తండా మాలవత్ విజయ్, బోర్గం జ్యోతి కార్తీక్, కూనేపల్లి వీరవోయిని మల్లేష్, తాడిబిలోలి తెలంగాణ శంకర్, పేపర్ మిల్లు అత్తర్ మొహీనుద్దిన్, మౌలాలి తండా రాథోడ్ అశోక్, వీరన్న గుట్ట తండా జాదవ్ సుమలత, అంబేద్కర్ నగర్ వాగ్మారే మాధవ్, బాగేపల్లి ఆవుల సవిత సర్పంచు లకు పూలమాల,శాలువులతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను గ్రామ అభివృద్ధి కొరకు వినియోగించుకోవాలన్నారు. ఈ సన్మానం మహోత్సవ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీఓ రఫీ హైమద్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే ఉద్యోగ మేళా

**సూర్య మోపాల్**

నిరుద్యోగులకు ప్రయివేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ నెల 21న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. పది, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ పూర్తి చేసిన వారు ఆర్యులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు బుధవారం ఉదయం 10.30గంటలకు శివాజీనగర్ లోని ఉపాధి కల్పన కార్యాలయానికి రావాలని సూచించారు. బయోడేటా, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకురావాలని కోరారు.

# జిల్లాస్థాయిలో మెరిసిన బాల్కొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులు

## - అభినందించిన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్

**సూర్య బాల్కొండ**



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఇఎల్ టీ ఏ) నిజామాబాద్ జిల్లా శాఖ మరియు ఎస్ సీ ఇ ఆర్ టీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆంగ్లభాషా పోటీల్లో, రెసిడెన్షియల్ కేటగిరీలో బాల్కొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులు మొదటి, రెండవ స్థానాలను కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు.జిల్లాలోని మోడల్, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులతో పోటీ పడి ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజయం సాధించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలైన ఏంజలీనా, రశ్మిత, మనస్విక, కష్వాలను హృదయ పూర్వకంగా అభినందించారు.ఆంగ్లభాషను అభ్యసిస్తే అన్ని రంగాల్లో రాణించే అవకాశాలు విస్తృతంగా ఉంటాయని, విద్యార్థులు భాషాపరమైన పట్టు పెంచుకోవడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్యార్థుల విజయానికి ముఖ్య పాత్ర పోషించిన గైడ్ టీచర్ శ్రీనివాస్ రాజును ప్రత్యేకంగా అభినందించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తుండటం ఆనందకరమని, విద్యార్థుల అభివృద్ధికి ఎల్లప్పుడూ పాఠశాల పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దత్తు, ఎ.వి. గణేష్, సుకుమార్, శ్రావణి, విజయలక్ష్మి, శ్రీకాంత్, భీమరాజ్, లక్ష్మీనారాయణ, రవి, రేష్మ పాల్గొన్నారు.

# హుండీ ఆదాయం రూ. 3.12 లక్షలు

**సూర్య మోపాల్**

మాధవ్ నగర్ సాయిబాబా ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను దేవాదాయ శాఖ సహాయ కమిషన్ విజయ రామారావు సమక్షంలో భక్తులు లెక్కించారు. నాలుగు నెలలకు గాను ఆదాయం రూ. 3,12,969 వచ్చిందని ఈవో శ్రీ రాం రవీందర్ తెలిపారు. పూజారులు మాణిక్య శర్మ, హరికృష్ణ శర్మ, రికార్డ్ అసిస్టెంట్ లలిత, సంతోష్ కుమార్ గౌడ్, సోమయ్య తదితరులు ఉన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో క్రీడలు ప్రారంభం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలోనీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మంగళ వారం ఖేల్ ఉత్సవాలు ప్రారంభించారు ఈ నెల 24 వరకు జరిగే క్రీడలను పాఠశాల డైరెక్టర్ విగ్నేశ్వర్ క్రీడా జ్యోతినీ వెలిగించి ప్రారంభించారు. అనంతరం గ్రూప్ ల వారిగా మార్చ్ ఫస్ట్ ను విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయకర్తన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా గ్రామంలో మంజూరు అయినటువంటి ప్రధానమంత్రి ఆవాస యోజన మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ క్యాతం యోగేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని నీలా గ్రామంలో మంజూరైనటువంటి ఇండ్ల నిర్మాణం కోసం పలువురు లబ్ధిదారులు భూమి పూజ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్ట డం జరిగిందని, పేదలకు గృహాలను అందించేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపా యలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో వార్డ్ సభ్యులు మదారి, అశోక్, అహ్మద్ హుస్సేన్, ఇర్ఫాన్ అహ్మద్, సహేబాజ్, గంగాధర్, నవీన్, పంచాయతీ కార్యదర్శి సాయిలు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గేమ్స్ కార్నివాల్!

**సూర్య ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలో కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహింస్తున్న"గేమ్స్ కార్నివాల్" 2వ రోజు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఈ వేడుకను ఏర్పాటు చేశారు.ఈ క్రీడా పోటీలు పాఠశాల యజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అధికారులు మరియు ప్రజా ప్రముఖుల చేత బహుమతులు అందజేయడం జరిగిందని యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్. వైస్ ప్రిన్సిపాల్ చావాన్ రాజేందర్. డైరెక్టర్లు నర్సయ్య. రాజేందర్ అధ్యాపక బృందం ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

## -ప్రత్యేక అధికారి రాజు

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ప్రత్యేక అధికారి రాజు ఇందిరమ్మ లబ్ధిదారులకు సూచించారు.మంగళవారం అయన లింగంపేట్ మండలంలోని కన్నాపూర్,జగదాంబ తాండ, గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు,పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను త్వరతి గతిన పూర్తి చేసుకోని బిల్లులు పొందాలన్నారు.పల్లె ప్రకృతి వనంలో పెట్టిన చెట్లు దక్కకపోతే వాటి స్థానంలో నూతన మొక్కలు పెట్టాలన్నారు.ఇది కలెక్టర్ ఆదేశమని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు.వీరి వెంట ఎంపీడీఓ నరేష్,ఏపీఓ నరేందర్,పంచాయతీ కార్యదర్శులు ఓంకార్, సౌమ్య,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మర్రి వెంకటేశం,రామావత్ కుమార్, తదితరులు ఉన్నారు

## కామారెడ్డి జిల్లా కేంద్రంలోహెల్మెట్ నమూనాను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ నమూనాను ఆవిష్కరించిన జిల్లా ఇన్చార్జి మంత్రి పంచాయతీరాజ్ శాఖ ధరసరి అనసూయ సీతక్క... మంగళవారం రోజున ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా,రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క (ధనసరి అనసూయ) నూతన





హెల్మెట్ నమూనాను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కొత్త హెల్మెట్ నమూనా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో పాటు, సౌకర్యవంతంగా, తేలికగా రూపొందించబడిందని తెలిపారు.యువతతో పాటు అన్ని వయస్సుల వారు హెల్మెట్?ను నిత్యం వినియోగించేలా అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగానే "అరైవ్, అలైవ్ ". కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతా స్పృహను పెంచుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ పోలీస్ శాఖ సంబంధిత అధికారులు,రవాణా శాఖ ప్రతినిధులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**- పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో మంగళవారం రోజున ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం నుండి వేద పండితుల ఆధ్వర్యంలో 102 గోత్రాలతో కూడిన కలశాలతో అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి భజన కార్యక్రమాలను గత వారం రోజుల నుండి ఈ ఆత్మార్పణ కార్యక్రమానికి కృషి చేస్తున్న కమిటీ పనిచేస్తుందని అధ్యక్షులు తెలిపారు. అమ్మవారి విశేష పూజ కార్యక్రమానికి





ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ వాసవి మాత ఆత్మార్పణ ఉత్సవాలకు ఆలయానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తాను కూడా కట్టుబడి పని చేస్తానన్నారు. అనంతరం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.వాసవి మాత అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం కార్యక్రమాలు విశేష భక్తుల ఆధ్వర్యంలో పండితులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తుల ఆధ్వర్యంలో అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని కుటుంబ సభ్యులు మహిళలు భక్తులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆలయ కమిటీకుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. దీంతో ఈ కార్యక్రమాన్ని ముగించి మంగళవారం రోజున రాత్రి వరకు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా కార్యదర్శి కూర శ్రీనివాస్, విశ్వనాథులరాజేందర్,ఉపాధ్యక్షులు సునీల్ కుబీ,యాదా అంజయ్య,గరిపల్లి శ్రీధర్ బంకటేష్ శీనన్న, మొగిలిపల్లి రమేష్ గుప్తా, మోత్కూరు శ్రీనివాస్,వెంకటేష్, నీల రాజు, కాసర్ల నరహరి,ఆలయ అర్చకులు కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి ఆత్మర్పణ కార్యక్రమం ని ఘనంగా నిర్వహించారు.

### త్రాగునీటి సమస్యను తీర్చిన సర్పంచ్, ఉప సర్పంచ్

**సూర్య రెంజల్**



ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకై బోరు మోటర్లను మరమ్మతులు చేయించి, దాహార్తిని తీర్చడం జరిగిందని సర్పంచ్ తిరుపతి లలిత హన్మ శిడ్లు, ఉప సర్పంచ్ చీలం మానస రాకేష్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని 4వ, 13వ వార్డులో త్రాగునీటి సమస్య ఉన్న బోరులను మోటర్ ను రిపేరు చేసి, దాహార్తిని తీర్చడం జరిగిందన్నారు. విద్యుత్ స్తంభాలకు వీధి దీపాల ఏర్పాటు, మురికి కాలువను పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కలిసి శుభ్రం చేపించినట్లు వారు తెలిపారు. గ్రామంలోని ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని అన్నారు. వీరి వెంట వార్డ్ సభ్యుడు శ్రీను, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ సలహాదారుకి ధన్యవాదాలు తెలిపిన హనుమంతరావు

**సూర్య బోధన్**



ఇటీవల బోధన్ కోర్టు లో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియామకం పొందిన స్థానిక న్యాయవాది సిహెచ్ వి హనుమంతరావు మంగళవారం రోజు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు పి. సుదర్శన్ రెడ్డిని మర్యాద పూర్వక ంగా కలిశారు. తన నియమకానికి పూర్తిగా సహకరించినం దుకుగాను ధన్యవాదాలు తెలిపి, పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధ్యక్షుడిని తొలగింపు

**సూర్య కమ్మర్‌పల్లి**

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరంలో అధ్యక్షుడిగా నియమితుడైన బొడ్డు శంకర్ నిబంధనలకు విరుద్ధంగా పదవి చేపట్టిన కారణంగా అతనిని అధ్యక్ష పదవికి రాజీనామా చేయించినట్లు మంగళవారం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ



సందర్భంగా మండల కేంద్రంలోని శుక్రవారం దేవి గుడి వద్ద నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడు ఆల్గొట్ రమేష్,కోశాధికారి ఏనుగందుల శశిధర్,జిల్లా సీనియర్ సలహాదారుడు గణపతి రామ్ లను సభ్యులు అభినందించి సన్మానం చేశారు.తమపై నమ్మకంతో ఎన్నుకున్న సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## జహీరాబాద్ మునిసిపల్ ఎన్నికల ప్రభారిగా డాక్టర్ పైడి ఎల్లారెడ్డి నియామకం

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



డాక్టర్ పైడి ఎల్లారెడ్డి జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రభారీగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సూచన మేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ళ వీరేందర్ గౌడ్ మంగళవారం రోజున నియామక ఉత్తర్వుని జారీ చేశారు.,ఇంతకుముందు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి విద్యార్థి దశలోని జాతీయ విద్యార్థి సంఘం ( ఏబీవీపీ) ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఎన్నికల్లో యూనివర్సిటీ కార్యదర్శిగా 1980 దశకంలో పోటీచేసి గెలుపొందారు..అనేక సంవత్సరాలు జపాన్ లో సైంటిస్ట్ గా పనిచేసి మాతృభూమి పై మమకారంతో మళ్లీ భారత దేశంలో స్థిరపడ్డారు..అనంతరం భారత ప్రధాని మోడీ గారి నాయకత్వానికి ఆకర్షితులై బిజెపిలో చేరి అంచలంచలుగా ఎదిగి ప్రస్తుతం బిజెపి రాష్ట్ర నాయకులుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు పరిశీలన

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామంలో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో గ్రామ ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సర్పంచ్ శ్రీకాంత్ తో కలిసి నూతన సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అనుకూల స్థలాలను పరిశీలించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు పోలీస్ శాఖ, గ్రామ పాలకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.

## ఆలయానికి ప్లేట్ల పంపిణీ

**సూర్య- నవీపేట్**



మండలంలో గల జన్నెపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్త మార్కండేయ ఆలయానికి సర్పంచ్ గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం 4 వందల ప్లేట్లను అందజేశారు. బుధవారం భక్త మార్కండేయ జయంతి సందర్భంగా భోజనాల సందర్భంగా పేపర్ ప్లేట్లు వాడి పర్యావరణాన్ని కలుషితం చేయకుండా ఉండేందుకు 4 వందల ప్లేట్లను తన పదవ తరగతి మిత్రుల సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బుధవారం భక్త మార్కండేయ జన్మదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ నిషేధించాలనే ఉద్దేశంతో ప్లేట్లను మిత్రుల సహకారంతో అందజేయడం జరిగిందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరేందర్ రావు, గంగా కిషన్, వినోద్ కుమార్, సాయిలు, ప్రదీప్ భక్త మార్కండేయ కమిటీ సభ్యులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### విజ్ఞాన విహారయాత్రకు తరలిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**-ప్రిన్సిపాల్ గాంధీ**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులు మంగళవారం విజ్ఞాన విహార యాత్రకు తరలి వెళ్లారు హైదరాబాద్లోని సాలార్జంగ్ మ్యూజియం లుంబినీ పార్క్, ఎన్టీఆర్ గార్డెన్, బిర్లా మందిర్, సెక్రటేరియట్, అంబేద్కర్ స్టాచ్, తదితర ప్రదేశాలను సందర్శించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గాంధీ ఉపాధ్యాయులు శివకుమార్, అనిల్, కార్తీక్, కృష్ణ, స్వామి, శిల్ప ,సంతోషిని,, అనిత, సాయిలు, తదితరులు ఉన్నారు



# ప్రభుత్వం నడవాలంటే సర్పంచులే పునాది రాయి

## - టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సరిగీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణకు విచ్చేసిన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇంద్ర గాంధీ విగ్రహావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్లతో ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. రెండేళ్లలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఈ దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. ప్రతివర్గానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. విద్య, వైద్యంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందన్నారు. కాంగ్రెస్ పేదల పక్షపాతి పార్టీ అని పేర్కొన్నారు. రాజకీయ జీవితంలో సర్పంచ్ పదవి పునాది రాయి అని, సర్పంచ్ పదవిలో రాణిస్తే భవిష్యత్తులో మంచి నాయకులవుతారని, పదవులు అవే వస్తాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలగించి పథకాన్ని నీరుగార్చే కుట్ర చేస్తోందని పీసీసీ చీఫ్ ఆరోపించారు. దీనిపై ఈనెల 26న ప్రతి



గ్రామంలో గ్రామసభ నిర్వహించి బీజేపీకి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని పిలుపునిచ్చారు. దేవుణ్ణి గౌరవించడం వేరు.. దేవుని పేరుతో రాజకీయం చేయడం వేరని తెలిపారు. ప్రతి ఎన్నికల్లో శ్రీరాముని పేరుమీద బీజేపీ ఓట్లు అడుగుతుందని, బీజేపీకి శ్రీరామునికి ఏం సంబంధం.. శ్రీరామునికి బీజేపీలో ఏమైనా సభ్యత్వం ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే హిందూ ముస్లిం తగాదా పెడుతుందని, ఏనాడైనా మేము దేవుడి పేరుతో ఓట్లు అడిగామా అని ప్రశ్నించారు. ఎంపీ అర్వింద్? దేవుని పేరు చెప్పకుండా 10 వేల ఓట్లు తెచ్చుకోవాలని సూచించారు. అర్వింద్ ఏడేళ్లుగా ఎంపీగా ఉన్నారని.. జిల్లాకు ఏమి తెచ్చారని.. ఇప్పుడెలా ఓట్లు అడుగుతావని పీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ఇక్కడి ప్రజలు, యువతకు ఏం చేస్తారో చెప్పాలన్నారు. ఆ దమ్ము బీజేపీకి లేదన్నారు. రాజకీయాలకు దేవుణ్ణి ముడిపెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో 8 మున్సిపాలిటీలు గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని, ఫిబ్రవరిలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు చెప్పినవన్నీ చేస్తున్నామని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటు న్నామన్నామని, అందుకే ధైర్యంగా ఓటు అడుగుతామని పేర్కొన్నారు. విశ్వ నగరాలతో పోటీ పడేలా ఫోర్త్ సిటీ రాబోతుందని, రాష్ట్రంలో రూ5.75 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయంటే అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో అర్థం చేసుకోవాలన్నారు. పదేళ్లలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదని, తాము వచ్చిన రెండేళ్లలో 80 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. గ్రామాల్లో సర్పంచులు ప్రజలకు మంచి పాలన అందించాలని, తద్వారా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కార్, డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు పండ్ల రాజు మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో అంగరంగ వైభవంగా ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణ నడిబొడ్డున రైల్వే స్టేషన్ సమీపంలోని ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ పేదల పెన్నిధి ఇందిరమ్మ మహమ్మద్ అలీ షబ్బీర్ తన ప్రసంగంలో ఇందిరా గాంధీతో కామారెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కామారెడ్డి అంటేనే కాంగ్రెస్ కోట అని, ఇక్కడ ఇందిరా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. గరీబీ హటావో దేశ్ కో బచావో నినాదంతో ఆమె దేశంలోని నిరుపేదల





బతుకుల్లో వెలుగులు నింపారూ,బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ధీశాలి ఆమె అని కొనియాడారు .కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యంలోని సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరుస్తామని హామీ ఇచ్చారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సాధికారతకు ఆద్యురాలు ఇందిరా గాంధీ అని ఆడబిడ్డల ఆత్మగౌరవం దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ మహిళల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన నేడు తెలంగాణలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం' దిశగా అడుగులు వేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు నీడ కల్పిస్తున్నామని చెప్పారు. ధైర్యానికి మారుపేరు ఉక్కు మహిళగా ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ దేశానికి దిక్సూచి అని, ఆమె చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ సిద్ధాంతమే ఇందిరమ్మ మార్గందేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని, ఆమె త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. కామారెడ్డి గడ్డపై ఇందిరమ్మ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఆనాడు ఇందిరమ్మ ప్రవేశపెట్టిన 20 సూత్రాల పథకమే నేడు అనేక సంక్షేమ పథకాలకు పునాది అని గుర్తు చేశారు. ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ ఎవరు మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప శక్తి. ఆమె దూరదృష్టి వల్లే నేడు దేశం ఆహార భద్రతలో స్వయం సమృద్ధి సాధించింది. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామంలో ఆమె పథకాల గుర్తులు ఉన్నాయి. ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తాముఅని. పేర్కొన్నారు.

# బిజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ సిన్హాఎన్నిక

## -లింగంపేట్ బిజెపి నాయకుల సంబరాలు

**సూర్య,లింగంపేట్**

బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ సిన్హా ఎన్నిక కావడంతో లింగంపేట్ బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో టపాసులు కాల్చి స్వీట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ మాట్లాడుతూ బీహార్ బంకిపూర్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి నితిన్ నబిన్ సిన్హా పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ బీహార్,మహారాష్ట్ర,ఢిల్లీ,అస్సాం, మిజోరం,వంటి రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన అతనికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆయన కృషి ఫలితమే అన్నారు. 40 మంది ఆయన నామినేషన్ ను బలపరిచి ఏకగ్రీవంగా జాతీయ అధ్యక్షుడుగా ఎన్నుకోవడం గర్వకారణమని అన్నారు. రానున్న దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తూ తెలంగాణలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ఆయన ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జక్షాన్ని దత్తు రాములు,ఎల్లారెడ్డి ఏఎంసి మాజీ వైస్ చైర్మన్



గజవాడ నరహరి,బిజెపి నాయకులు కమ్మరి వెంకటేశం,వార్డు సభ్యుడు శంకర్ నాయక్, నాయకులు రాజారాం తల్వార్ సాయిలు,శివన్న గారు నవీన్ కుమార్,శ్రీనివాస్ గౌడ్,బిజెపి పట్టణ అధ్యక్షుడు తిరుమల నరేష్ భగవాన్,భూత్ అధ్యక్షులు దాసరి అనిల్ కుమార్,బొల్లు గణేష్, రెడ్డి సింగ్,రాంపల్లి బైరు,పరుమళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులను అభినందించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్.**



కామారెడ్డి జిల్లాకు చెందిన ఏ.రమ్య సాయి కృష్ణ కుమార్తె అయిన ఏ సాయి శ్రేష్ట తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ లో 8 సంవత్సరాల విభాగంలో స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది ఏ .సాయి శ్రేష్ఠ తల్లిదండ్రులను కామారెడ్డి జిల్లా టిపిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సార్ గారు అభినందించారు ఏ సాయి శ్రేష్ఠ ని ఈ స్థాయికి తీర్చిదిద్దిన కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ టి. శివగౌడ్ ని కామారెడ్డి జిల్లా టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు అభినందించారు కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ ఒలంపిక్ స్థాయిలో పాల్గొని కామారెడ్డి జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలనికామారెడ్డి జిల్లా టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్ జూదూరి సుధాకర్, చాట్ల వంశీ, మామిళ్ళ రమేష్, బల్ల శ్రీనివాస్, ఉన్నారు.

# ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు

## - ఎస్సై 2 సుబ్రహ్మణ్య చారి

**సూర్య ఎల్లారెడ్డి**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకే రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా హెల్మెట్ ధారణతో పాటు ఇతర రోడ్డు భద్రతా నియమాల పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై 2 సుబ్రహ్మణ్య చారి తెలిపారు,

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు విస్తృత కార్యక్రమాల లో భాగంగా సబ్ ఇన్స్పెక్టర్ 2 సుబ్రహ్మణ్య చారి ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు అవ్వడం వల్లే ప్రాణనష్టం సంభవిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదని, కుటుంబ భద్రతతో ముడిపడి ఉన్న అంశమని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా వేగ నియంత్రణ స్పీడ్ కంట్రోల్ పాటించడం, మద్యం సేవించి వాహనం నడపక పోవడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరిస్తే.. రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు

# గురుకులాల్లో దరఖాస్తుల గడువు పెంపు

**సూర్య బాల్కొండ / మెండోరా**

తెలంగాణలోని ఎస్సీ,ఎస్ టీ, బీసీ మరియు జనరల్ గురుకులాలలో 5వ తరగతి నుండి 9వతరగతి వరకు ప్రవేశాలకై దరఖాస్తులు ఈ నెల 25/01/2026 వరకు గడువు పెరిగిందని పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పి. గోదావరి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 2025 - 2026 సంవత్సరంలో నాల్గవ తతి చదువుతున్న విద్యార్థిపో' (విద్యార్థులు 5వ తరగతి ప్రవేశ పరీక్ష అర్హులు అని తెలపారు. 5వ తరగతికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశాలు తీసుకోబడును . 6 నుండి 9 వ తరగతి వరకు మిగులు ఖంళీలకు కూడా దరఖాస్తులు స్వీకరించబడును. ఇట్టి దరఖాస్తులకు తేది 25/01/2026 వరకు అని, పరీక్ష తేది 22/02/2026. అని సూచించారు. దరఖాస్తుతో పాటు 1) కులము సర్టిఫికేటు నెంబరు ఏ ఆదాయం సర్టిఫికెటు నెంబరు 6 ఆధార్ నెంబరు ఫొటో మరియు 100 రుపాయల రుసుముతోonline wo To https:/Agrel 88. gov.in c దర్ఖఖుస్తు చేసుకోగలరని సంచించరు. కులము సర్టిఫికేటు పెంచారు, ఆదాయం సర్టిఫికేట్, ఆధార్ నెంబర్లు తోని మీ సేవలో అప్లై చేసిన నెంబర్లతో దరఖస్తు చేసుకోవాలని తెలిపారు.

# బీజేపీ దేశాన్ని అమ్మేస్తుంది...

- హిందూ మహిళే నగర మేయర్ -మాధవ నగర్,పాంగ్ర, బోర్గం (పి) డివిజన్ ల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- పాంగ్ర, బోర్గం (పి) లో కలిపి రూ.2 కోటి రూపాయలతో అంతర్గత రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
భారతదేశాన్ని బిజెపి పార్టీ వాళ్లు అమ్మేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ నగర మేయర్ హిందూ మహిళలనే ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే అన్నారు. నిజామాబాద్ కార్పొ రేషన్ పరిధిలోని మాధవ నగర్,పాంగ్ర, బోర్గం (పి) డివిజన్ లో మొత్తం రూ. 2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. పాంగ్ర 4 డివిజన్‌లో అంతర్గత తోడ్లు,సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి పనులకు రూ.1 కోటి నిధుల తో, బోర్గం (పి) రూ.1 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.పాంగ్ర,,బోర్గం (పి) లో ఏర్పాటు చేసిన సభలో రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ... 4,5 డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ కాలంలో పట్టించుకోని మాధవ నగర్,పాంగ్ర,బోర్గం( పి) ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కి రూ 10కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మహిళ ల అభ్యుదయమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అద్దె బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత రేషన్ కార్డు--సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా బోనస్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరుతున్నాయని వివరించారు. 4,5 డివిజన్ ల ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. ఐదో డివిజన్లో ఉన్న గూడెం ప్రజలకు సౌకర్యం కొరకు త్వరలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. గూడెం ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. త్వరలో జరిగే నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని, గుజరాత్ మోదీ దేశాన్ని అమ్ముకుంటున్నాడని విమర్శించారు. ఎయిర్ పోర్టులు, రైల్వే స్టేషన్లు, రోడ్లు,టోల్ గేట్లును ఆదాని, అంబానికి బిజెపి వాళ్లు అమ్ముకుంటున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. త్వరలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయని బీఆర్ఎస్ బిజెపి ఒకటై పోటీ చేస్తున్నాయి అని అన్నారు. బీఆర్ఎస్ బిజెపిని నమ్మి ఓట్లు వేస్తే నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధి చెందదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమరెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ పీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి 4వ డివిజన్ అధ్యక్షులు తరుణ్, 5వ డివిజన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, మాజీ ఎన్ డి సి సి బ్యాంక్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, హనుమండ్లు, మునిపల్లి చిన్న సాయిరెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా జూనియర్ కళాశాలల సందర్శన




**సూర్య కామారెడ్డి టౌన్**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) అధ్యాపక బృందం, 2026-27 విద్యా సంవత్సర అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా మంగళవారం జిల్లాలోని పలు ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలలను సందర్శించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్ ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిం చగా, అధ్యాపకులు బృందాలుగా విడిపోయి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులతో మాట్లాడుతూ.. సుమారు 60 వసంతాల ఘన చరిత్ర కలిగిన ఈ కళాశాల ఎంతో మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిందని, రాష్ట్రంలోనే అత్యంత విశాలమైన 150ఎకరాల పైబడి క్యాంపస్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం, అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఉన్నాయని వివరించారు. కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా ఉండటం వల్ల,మారుతున్న కాలానికి అనుగుణంగా సిలబస్ రూపకల్పన, పరీక్షల నిర్వహణ,ఫలితాల విడుదల త్వరితగతిన జరుగుతాయి అని, సంప్రదాయ కోర్సులతో పాటు మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా విభిన్నమైన జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి అని, పీహెచ్‌డీ మరియు నెట్/సెట్ అర్హత కలిగిన అత్యున్నత బోధనా సిబ్బంది విద్యార్థులకు మార్గనిర్దేశం చేయటంతోపాటు,పూర్తిస్థాయి స్కాలర్‌షిప్,ఉచిత బస్ పాస్, హాస్టల్ సౌకర్యం,టీఎస్ కేసీ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్,డిజిటల్ తరగతులు, కంప్యూటర్ శిక్షణ, ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిం చబడతాయని, కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా, ఉచితంగా నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ కళాశాలలో చేరడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చు అని అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు.దోస్త్ (DOST) ఆన్ లైన్ ప్రక్రియలో ప్రభుత్వ ఆర్ట్స్అండ్ సైన్స్ కాలేజీ, కామారెడ్డి మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కిష్టయ్య, విభాగ అధిపతులు,సీనియర్ అధ్యాపకులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ నియోజకవర్గం లో ప్రతి డివిజన్ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

- అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే కి అడుగడుగునా నిరాజనం పలికిన ప్రజలు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 16, 17, 37, 38, 39, 21, 44, 46 వ డివిజన్లో పరిధిలో నీ పలు ప్రాంతల్లో టి యు ఎఫ్ ఐ డి నిధుల కింద డివిజన్కు కోటి రూపాయలు చొప్పున అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడానికి వచ్చిన అర్బన్ ఎమ్మెల్యే కి ప్రతి డివిజన్లో అడుగడుగునా ప్రజలు ఘనంగా స్వాగతం పలికి తమ కాలనీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లో ప్రతి డివిజన్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అర్బన్ నియోజకవర్గం ప్రజలు మద్దతు పలికి బిజెపి పార్టీని మెజార్టీ స్థానాల్లో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ, ఇంచార్జ్ మునిసిపల్ నగేష్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఏఇ లు శివకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

- బీఆర్ఎస్ ను వీడిన మాజీ కౌన్సిలర్స్



**సూర్య కామారెడ్డి టౌన్**
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ లోని ముఖ్య నాయకులు మాజీ కౌన్సిలర్స్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి నుండి కాంగ్రెస్ లోకి రావడం జరిగిందని నెట్టు కృష్ణమోహన్ రావు, ముప్పారపు ఆనంద్రం నెట్టు వెంకట్రావు, ముదాం నవీన్ పలువురు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి కాంగ్రెస్లోకి రావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికి జైలు శిక్ష

-కమ్మర్ పల్లి ఎసచవతీతీచ జి. అనిల్ రెడ్డి



**సూర్య కమ్మర పల్లి**
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు 7 రోజుల జైలు శిక్ష విధించినట్లు కమ్మర్ పల్లి ఎసచవతీ తీచ జి. అనిల్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఎసచవతీతీచ అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ..కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి,మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు కోర్టు కఠిన శిక్ష విధించినట్లు తెలిపారు. కమ్మర్ పల్లి మండల పరిధిలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో అల్లం శ్రీనివాస్ మరియు పత్రి సుకుమార్ అనే ఇద్దరు వ్యక్తులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు.పోలీసులు వారిపై కేసు నమోదు చేసి,ఆర్మూర్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుచగా కేసు వివరాలను పరిశీలించిన కోర్టు మెజిస్ట్రేట్ పసుపులేటి భవ్యశ్రీ నిందితులిద్దరికీ 7 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం కలగడమే కాకుండా,ఇలాంటి కఠిన చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.నిబంధనలు అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎసచవతీతీచ అనిల్ రెడ్డి స్పష్టం చేశారు.

## మేకల సంతను తరలించాలి



**సూర్య- నవీపేట్**
మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే మేకల సంతను ఇతర చోటికి తరలించాలని బిసి జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం తాహసిల్దార్ వెంకటరమణ కు వినతి పత్రం అందజేసి సంత వలన కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు ఒడ్డే రవి మాట్లాడుతూ. మేకల సొంత వల్ల స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేకల సంత వలన శనివారం స్థానిక ప్రజలకు, వాహనదారులకు, పాఠశాల విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. నెహ్రూ రోడ్డులో గల దుకాణ సముదాయాలు దుమ్ము దూళితో నిండిపోవడం వల్ల వ్యాపారస్తులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపినారు. ప్రధాన రహదారి వాహనాల రాకపోకల వల్ల పాదచారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. ఈ సంత వల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి కావున సంతను మండల కేంద్రం నుంచి తొలగించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గంగరాజు, శనిగారం గంగాధర్, గడ్డం శ్రీనివాస్, గౌస్, హలీం తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమం



**సూర్య కమ్మర్ పల్లి**
కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ రోడ్డులోని వరద కాలువ వద్ద మంగళవారం పోలీస్ సిబ్బందితో కలిసి ప్రజలకు యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎసచవతీతీచ జి. అనిల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎసచవతీతీచ అనిల్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని,దీని వల్ల అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.డ్రంక్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన చర్యలు,జరిమానాలు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి విషయాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,మద్యం సేవించిన తరువాత వాహనం నడపకూడదని,తమ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,వాహనదారులు,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే చేతుల మీదుగా బీసీటియు క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా బిసిటియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సంఘం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా బిసి ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారితో అన్నారు. ఉపాధ్యాయులు అంటే తమకు ఎనలేని గౌరవమని ఉపాధ్యాయుల ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు సంఘం శ్రీనివాస్ తో పాటు ప్రధాన కార్యదర్శి పల్లె రమేష్ గౌడ్, కోశాధికారి గిరి కార్యవర్గ సభ్యులు సాయిలు భూమేష్ రమేష్ శేఖర్ సత్యనారాయణ కార్తీక్ నవీన్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారులుషబ్బీర్ అలీ చేతుల మీదుగా బీసీటియు క్యాలెండర్ ఆవిష్కరణ

**222 సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చేతుల మీదుగా బిసిటియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సంఘం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చేతుల మీదుగా బిసి ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయులను ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు సంఘం శ్రీనివాస్ తో పాటు ప్రధాన కార్యదర్శి పల్లె రమేష్ గౌడ్, కోశాధికారి గిరి, కార్యవర్గ సభ్యులు సాయిలు, భూమేష్, రమేష్, శేఖర్, సత్యనారాయణ, కార్తీక్, నవీన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

**- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**

**సూర్య , నాగిరెడ్డి పేట్**



మండలంలో సీఎం కప్ క్రీడలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ 2026 క్రీడలను మండల స్థాయిలో విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన చర్యలపై మండలం సర్పంచులు కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సీఎం కప్ క్రీడలను మండల స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు మండల విద్యాధికారి, గ్రామ స్థాయిలో సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకొని క్రీడలను విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల ఇంచార్జ్ విద్యాధికారి వెంకట్ రామ్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, క్లస్టర్ ఇన్చార్జ్ ఫిజికల్ డైరెక్టర్లు, సిఆర్పి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో మెరిసిన బాల్కొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**- అభినందించిన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్**

**సూర్య బాల్కొండ**

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఇఎల్ టీ ఏ) నిజామాబాద్ జిల్లా శాఖ మరియు ఎస్ సీ ఇ ఆర్ టీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆంగ్లభాషా పోటీల్లో, రెసిడెన్షియల్ కేటగిరీలో బాల్కొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులు మొదటి, రెండవ స్థానాలను కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు.జిల్లాలోని మోడల్, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులతో పోటీ పడి ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజయం సాధించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలైన ఏంజలీనా, రశ్మిత, మనస్విక, కష్విలను హృదయ పూర్వకంగా అభినందించారు.ఆంగ్లభాషను అభ్యసిస్తే అన్ని రంగాల్లో రాణించే అవకాశాలు విస్తృతంగా ఉంటాయని, విద్యార్థులు భాషాపరమైన పట్టు పెంచుకోవడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ను మెరుగుపరుచు కోవాలని సూచించారు.

## వాహనాల వేగ నియంత్రణకు చర్యలు

**- వాహనాల వేగానికి స్పీడ్ గన్స్‌తో కళ్లెం**

**- అతివేగానికి తప్పదు మూల్యం**

**సూర్య , నాగిరెడ్డి పేట్**



వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ.. .పోలీస్ శాఖ చేపడుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల రోడ్డు భద్రత కోసం పలు ముఖ్యమైన భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులు తప్పనిసరిగా వేగ పరిమితిని పాటించాలన్నారు. నిర్ణీత వేగానికి మించి అతివేగంగా వెళ్తున్నా వాహనా లకు చెక్ పెట్టేందుకు జాతీయ రహదారిపై స్పీడ్ గన్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని అవగాహన కల్పించడం జరుగుతోందని, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలలో బారికేడ్లను, సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రైవర్లకు స్పష్టమైన దృశ్యమానత కల్పించేందుకు రోడ్డు పక్కలలో అడ్డుగా ఉన్న చెట్లను తొలగించడం జరిగిందని,రోడ్డు భద్రతపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థులు మరియు యువతలో అవగాహన పెంపొందించేందుకు ముగ్గుల పోటీలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు పోలీసులతో సహకరించి రోడ్డు నియమాలను పాటిస్తూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరాలనే ఉద్దేశంతో ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నేడే ఉద్యోగ మేళా

**సూర్య మోపాల్**

నిరుద్యోగులకు ప్రయివేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ నెల 21న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. పది, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు బుధవారం ఉదయం 10.30గంటలకు శివాజీనగర్ లోని ఉపాధి కల్పన కార్యాలయానికి రావాలని సూచించారు. బయోడేటా, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకురావాలని కోరారు.

## హుండీ ఆదాయం రూ. 3.12 లక్షలు

**సూర్య మోపాల్**

మాధవ్ నగర్ సాయిబాబా ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను దేవాదాయ శాఖ సహాయ కమిషన్ విజయ రామారావు సమక్షంలో భక్తులు లెక్కించారు. నాలుగు నెలలకు గాను ఆదాయం రూ. 3,12,969 వచ్చిందని ఈవో శ్రీ రాం రవీందర్ తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాలలో క్రీడలు ప్రారంభం

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మంగళ వారం ఖేల్ ఉత్సవాలు ప్రారంభించారు ఈ నెల 24 వరకు జరిగే క్రీడలను పాఠశాల డైరెక్టర్ విగ్నేశ్వర్ క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనం తరం గ్రూప్ ల వారిగా మార్చ్ ఫస్ట్ ను విద్యార్థిని, విద్యార్థులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయకర్తన్, ఉపాధ్యయ బృందం పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**

మండలంలోని నీలా గ్రామ ంలో మంజూరు అయిన టువంటి ప్రధానమంత్రి ఆవాస యోజన మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ క్యాతం యోగేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని నీలా గ్రామంలో మంజూరైనటువంటి ఇండ్ల నిర్మాణం కోసం పలువురు లబ్ధిదారులు భూమి పూజ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. కేంద్ర- రాష్ట్ర ప్రభు త్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్ట డం జరిగిందని, పేదలకు గృహాలను అందించేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు ఇంది రమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపా యలను అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో వార్డ్ సభ్యులు మదారి, అశోక్, అహ్మద్ హుస్సేన్, ఇర్ఫాన్ అహ్మద్, సహేబాజ్, గంగాధర్, నవీన్, పంచాయతీ కార్యదర్శి సాయిలు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గేమ్స్ కార్నివాల్!

**సూర్య ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రంలో కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న"గేమ్స్ కార్నివాల్" 2వ రోజు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఈ వేడుకను ఏర్పాటు చేశారు.ఈ క్రీడా పోటీలు పాఠశాల యజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణ లో విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అధికారులు మరియు ప్రజా ప్రముఖుల చేత బహుమతులు అందజేయడం జరిగిందని యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్. వైస్ ప్రిన్సిపాల్ చావాన్ రాజేందర్. డైరెక్టర్లు నర్సయ్య. రాజేందర్ అధ్యాపక బృందం ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**-ప్రత్యేక అధికారి రాజు**

**సూర్య,లింగంపేట్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ప్రత్యేక అధికారి రాజు ఇందిరమ్మ లబ్ధిదారులకు సూచించారు.మంగళవారం ఆయన లింగంపేట్ మండలంలోని కన్నాపూర్,జగదాంబ తాండ, గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు,పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను త్వరితి గతిన పూర్తి చేసుకోని బిల్లులు పొందాలన్నారు.పల్లె ప్రకృతి వనంలో పెట్టిన చెట్లు దక్కకపోతే వాటి స్థానంలో నూతన మొక్కలు పెట్టాలన్నారు.ఇది కలెక్టర్ ఆదేశమని పంచా యతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు.వీరి వెంట ఎంపీడీఓ నరేష్,ఏపీఓ నరేందర్,పంచాయతీ కార్యదర్శులు ఓంకార్, సౌమ్య,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మర్రి వెంకటేశం,రామావత్ కుమార్, తదితరులు ఉన్నారు

## మండల సర్పంచ్ లకు ఘనంగా సన్మానం

**సూర్య రెంజల్**

మండలంలోని 17 గ్రామ పంచాయతీల నూతన సర్పంచులను మండల అభివృద్ధి అధికారి కమలాకర్ ఘనంగా సన్మానించారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన సర్పంచుల పరిచయ వేదికను ఏర్పాటు చేసి, దండిగుట్ట సర్పంచ్ బూరుగుపల్లి ధనుంజయ్,రెంజల్ తిరుపతి లలిత బుజ్జి, నీలా క్యాతం యోగేష్,కందకుర్తిలో గియాసోద్దీన్, సాటాపూర్ లచ్చవార్ సుహాసిని నితిన్,కల్యాపూర్ రెమ్మ భానుచందర్, దుపల్లి ధనూరి నరసవ్వ, వీరన్న గుట్ట ఎత్తరి మాధవి, కిసాన్ తండా మాలవత్ విజయ్, బోర్గం జ్యోతి కార్తీక్, కూనేపల్లి వీరవోయిని మల్లేష్, తాడిబిలోలి తెలంగాణ శంకర్, పేపర్ మిల్లు అత్తర్ మోహీనుద్దీన్, మౌలాలి తండా రాథోడ్ అశోక్, వీరన్న గుట్ట తండా జాదవ్ సుమలత, అంబేద్కర్ నగర్ వాగ్మారే మాధవ్, బాగేపల్లి ఆవుల సవిత సర్పంచు లకు పూలమాల,శాలువులతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను గ్రామ అభివృద్ధి కొరకు వినియోగించుకోవాలన్నారు.